BHARATH SAMACHAR DIGITAL

23, సెప్టెంబర్ 2025, మంగళవారం

భారత్ సమాచార్

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం



భారత్ సమాచార్, హైద్రాబాద్ జిల్లా: నాగోలు పోలీస్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా రెడ్యాలకు చెందిన 38 ఏళ్ల మహిళకు భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆమెకు ఇటీవల పరిచయమైన బానోత్ అనిల్ నాయక్ (24) నాగోలు అంధుల కాలనీలో నివసిస్తున్నాడు. ఈ నెల 20న ఆమె మూడేళ్ల కుమారుడి చికిత్స పేరుతో ఇంట్లో చెప్పి అనిల్ వద్దకు వెళ్లింది. 21న రాత్రి వరకు ఇద్దరూ కలసి ఉన్నారు. అనంతరం ఆ మహిళ బాత్రూం లోకి వెళ్లి ఉరేసుకుంది. అనిల్ కూడా చేయి కోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అనంతరం ఠాణాకు వెళ్లి ఈ విషయం వెల్లడించాడు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు అనిల్ కు కఠిన శిక్ష విధించాలని ఠాణా ముందు బైఠాయించారు.

© 2025 Bharath Samachar